క్లుప్తంగా

అన్నిగ్రామాల్లో ఉపాధి పనులు

ముత్తుకూరు : జాతీయ ఉపాధి హామీ పథకం పనులను అన్ని గ్రామాల్లో అమలు చేయాలని వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు డిమాండ్ చేశారు. ఈ మేరకు సోమవారం మండల పరిషత్ అధికారులకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా మండల కార్యదర్శి డి.ఏడుకొండలు, మండలాధ్యక్షుడు ఆసాది మల్లమ్మ, జిల్లా జిల్లా ఉపాధ్యక్షుడు నక్కా రాధయ్య తదితరులు మాట్లాడుతూ, రాజకీయాలతో నిమిత్తం లేకుండా పనులు కల్పించాలని విజ్ఞప్తి చేశారు.

మాజీ సర్పంచ్ నేత్రదానం


కత్తి సుబ్బమ్మ (ఫైల్)

వెంకటాచలం : మండలంలోని నిడిగుంటపాళెం మాజీ సర్పంచ్ కత్తి సుబ్బమ్మ నేత్రాలను కుటుంబ సభ్యులు సోమవారం దానం చేశారు. కోవూరు సమీపంలో జాతీయ రహదారిపై జరిగిన రోడ్డు ప్రమాదంలో కత్తి సుబ్బమ్మకు తీవ్ర గాయాలై ఘటనా స్థలంలోనే మృతిచెందింది. పోస్టుమార్టం నిమిత్తం సుబ్బమ్మ మృతదేహాన్ని జిల్లా ప్రభుత్వాస్పత్రికి తరలించగా, నేత్రదానం చేయాలని పలువురు కోరారు. వెంటనే కుమారులు వెంకయ్య, వేణు సమ్మతించారు. పోస్టుమార్టం పూర్తయిన అనంతరం సుబ్బమ్మ నేత్రాలను ఎల్వీ ప్రసాద్ ఐ ఇన్‌స్టిట్యూట్‌కు దానం చేశారు. ఈ క్రమంలో కుమారులు వెంకయ్య, వేణులను జిల్లా ప్రభుత్వాస్పత్రి, ఎల్వీ ప్రసాద్ ఐ ఇన్‌స్టిట్యూట్ వైద్యులు, నిడిగుంటపాళెం ప్రజలు అభినందించారు.

దొరువు ఆక్రమణపై ఫిర్యాదు

ఇందుకూరుపేట : మండలంలోని నరసాపురంలో గంగపట్నం క్రాస్‌రోడ్డు సమీపాన దొరువు ఆక్రమణపై సోమవారం నరసాపురం, మైపాడుకు చెందిన గ్రామస్తులు కలెక్టర్‌కు ఫిర్యాదు చేశారు. నరసాపురం గ్రామానికి సంబంధించి ఎప్పటి నుంచో కర్మ క్రతువులకు, పశువులకు నీరు వంటి వాటి కోసం దొరువును వినియోగించుకుంటున్నట్లు తెలిపారు. కాగా ఇటీవల ఆ దొరువును ఆక్రమించేశారని, వారిపై చర్యలు చేపట్టాలని గ్రామస్తులు కోరారు. గంపల అనిల్, రాధయ్య, ఎన్.రమేష్ తదితరులు పాల్గొన్నారు.

వేగవంతంగా వ్యాక్సినేషన్

ఇందుకూరుపేట : బీసీజీ వ్యాక్సినేషన్ను మరింత వేగవంతం చేయాలని జిల్లా అదనపు వైద్యారోగ్యశాఖ అధికారి షేక్ ఖాదర్‌వలీ సూచించారు. మండలంలోని కొత్తూరు, మైపాడు, రావూరు తదితర గ్రామాల్లో వ్యాక్సినేషన్ కార్యక్రమాన్ని, 104 సేవలను సోమవారం ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ బీపీ, షుగర్, థైరాయిడ్ లాంటి దీర్ఘకాలిక వ్యాధులతో బాధపడే వారికి తప్పక బీసీజీ టీకా మేలు చేస్తుందన్నారు. 104 వాహన వైద్యసేవలు, రికార్డులు, మందులు తదితర వాటిని పరిశీలించారు. అనంతరం కొత్తూరులోని అంగన్‌వాడీ కేంద్రంలో ప్రభుత్వం అందిస్తున్న పౌష్టికాహారం, చిన్నారుల ఆరోగ్య పరిస్థితిపై ఆరా తీశారు. కార్యక్రమంలో డాక్టర్లు కిశోర్‌కుమార్, బ్రహ్మేశ్వరనాయుడు, శ్రావణి, హెల్త్ ఎడ్యుకేటర్ సుధాకర్ పాల్గొన్నారు.

కాలుష్య నివారణ అందరి బాధ్యత

కోవూరు : ప్రస్తుత కాలంలో కాలుష్య నివారణ అందరి బాధ్యత అని, ప్రతిఒక్కరూ మొక్కలు పెంచేలా చర్యలు చేపట్టాలని డ్వామా పీడీ బి.శ్రీనివాసులు అన్నారు. కోవూరు మండల పరిషత్ సమావేశ మందిరంలో ఉపాధి హామీ సిబ్బందితో సోమవారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మొక్కల పెంపకంపై ప్రజలకు అవగాహన కలిగించాలని, అలాగే మొక్కల పెంపకానికి దరఖాస్తులు స్వీకరించాలన్నారు. గ్రామాల వారీగా లక్ష్యాలను పూర్తి చేయాలన్నారు. సమావేశంలో కావలి, దగదర్తి, బోగోలు, అల్లూరు, కోవూరు, కొడవలూరు, విడవలూరు, ఇందుకూరుపేట, బుచ్చిరెడ్డిపాళెనికి చెందిన ఉపాధి సిబ్బంది, క్వాలిటీ కంట్రోల్ ఈఈ వేణుగోపాల్ పాల్గొన్నారు.

ఆలయంలో చోరీ

కోవూరు : మండలంలోని గంగవరం గ్రామదేవత ప్రక్కేశమ్మ అమ్మవారి దేవస్థానంలో ఆదివారం రాత్రి చోరీ జరిగింది. అమ్మవారి బంగారు మంగళసూత్రం, వెండి కిరీటం, వెండి ఆభరణాలను దొంగల అపహరించారు. వీటి విలువ సుమారు రూ.2 లక్షల వరకు ఉంటుందని స్థానికులు తెలిపారు. దీనిపై కేసు నమోదు చేసి చేసినట్లు ఎస్సై రంగనాథ్‌గౌడ్ సోమవారం తెలిపారు.

ఇసుక హామీని నెరవేర్చాం

• ఎమ్మెల్యే ప్రశాంతిరెడ్డి

బుచ్చిరెడ్డిపాళెం రూరల్ : ఇచ్చిన మాట ప్రకారం ఉచిత ఇసుక హామీని అమలు చేస్తున్నట్లు కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి అన్నారు. మండలంలోని మినగల్లు ఇసుక రీచ్‌ను సోమవారం సాయంత్రం ఆమె ప్రారంభించారు. అనంతరం మాట్లాడుతూ సీఎం చంద్రబాబు ఆధ్వర్యంలో ప్రజలకిచ్చిన ప్రతి హామీని కచ్చితంగా అమలు చేస్తామని తెలిపారు.

అధికారులు, నాయకుల అసహనం

మినగల్లు ఇసుకరీచ్‌లో ఉచిత ఇసుక పథకం సోమవారం ఉదయం 8:30 గంటలకు ప్రారంభించాల్సి ఉంది. ఉదయం ఏడు నుంచే టీడీపీ నాయకులు, కార్యకర్తలు ప్రారంభోత్సవ ఏర్పాట్లు చేశారు. సెబ్, పోలీసు, రెవెన్యూ అధికారులు కూడా నిర్ణీత సమయానికి రీచ్‌కు చేరుకున్నారు. అయితే ఎమ్మెల్యే ప్రశాంతిరెడ్డి ఎంతకూ రాకపోవడంతో అసహనం వ్యక్తం చేశారు. దాదాపు 5 గంటల నిరీక్షణ తర్వాత మధ్యాహ్నం ఒంటి గంట సమయంలో కార్యక్రమ ప్రారంభోత్సవం సాయంత్రం 4 గంటలకు ఉంటుందని ఎమ్మెల్యే కార్యాలయం నుంచి సమాచారం అందింది. దీంతో నాయకులు, అధికారులు అసహనంతో అక్కడి నుంచి వెనుదిరిగారు.

సువర్ణాక్షరాల్లో రాజన్న పాలన

• మాజీ ఎమ్మెల్యే నల్లపరెడ్డి ప్రసన్నకుమార్‌రెడ్డి


కొడవలూరు : వైఎస్సార్ విగ్రహానికి నివాళులర్పిస్తున్న మాజీ ఎమ్మెల్యే ప్రసన్నకుమార్‌రెడ్డి

కొడవలూరు : దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖరరెడ్డి పాలన చరిత్రలో సువర్ణాక్షరాల్లో నిలిచిపోయిందని మాజీ ఎమ్మెల్యే నల్లపరెడ్డి ప్రసన్నకుమార్‌రెడ్డి కొనియాడారు. వైఎస్సార్ 75వ జయంతిని పురస్కరించుకుని మండలంలోని నార్తు రాజుపాళెంలో రాజన్న విగ్రహానికి సోమవారం ఆయన పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం కేక్ కట్ చేసి అందరికీ పంచిపెట్టారు. ఈ సందర్భంగా ప్రసన్న మాట్లాడుతూ ఏ రాష్ట్రంలో లేనివిధంగా ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో విద్యార్థులు, రైతులు, పేద ప్రజలు బాగుండాలని ఫీజు రీయింబర్స్‌మెంట్, జలయజ్ఞం, 108, 104, ఆరోగ్యశ్రీ లాంటి బృహత్తర పథకాలను ప్రవేశపెట్టారని తెలిపారు. నెల్లూరు జిల్లా అంటే వైఎస్సార్‌కు ప్రత్యేకాభిమానం ఉందన్నారు. ఉమ్మడి రాష్ట్రానికి ఆయన సీఎంగా ఉన్నప్పుడు కృష్ణపట్నం పోర్టు, సంగం, నెల్లూరు పెన్నా బ్యారేజీలు, శ్రీసిటీ, ఇఫ్కో కిసాన్ సెజ్‌లు తీసుకొచ్చారని గుర్తుచేశారు. ప్రతిపక్షాలు సైతం అభినందించిన మహా నేత వైఎస్సార్ అన్నారు. తెలంగాణ శాసనసభలో అప్పటి ముఖ్యమంత్రి కేసీఆర్ వైఎస్సార్ ప్రవేశపెట్టిన ఆరోగ్యశ్రీ, ఫీజు రీయింబర్స్‌మెంట్, 108 తదితర పథకాలను కొనియాడారని గుర్తుచేశారు. ఎంఐఎం నేత అక్బరుద్దీన్ ఓవైసీ కూడా వైఎస్సార్ పాలనను అనేకసార్లు కీర్తించినట్లు తెలియజేశారు. డీసీఎమ్మెస్ మాజీ చైర్మన్ వీరి చలపతిరావు మాట్లాడుతూ సుపరిపాలనకు అద్దం పట్టిన మహనీయులు దివంగత వైఎస్సార్ అన్నారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ గంధం వెంకటశేషయ్య, ఎంపీపీ గాలి జ్యోతి, సర్పంచ్ బి.సుప్రియ, నాయకులు మోహనకృష్ణ, కె.శ్రీనివాసులురెడ్డి, పి.మధుసూదన్‌రెడ్డి, ఎన్.మాణిక్యరావు, ఐ.సునీల్‌రెడ్డి, ఎం.రంగారెడ్డి, ఎం.గిరిధర్‌రెడ్డి, డి.శివకుమార్, తిరుపతమ్మ, ఆర్.రాజేష్‌రెడ్డి, కుంకాల శివారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

బుచ్చిరెడ్డిపాళెంలో..

బుచ్చిరెడ్డిపాళెం రూరల్: పట్టణ పరిధిలో దివంగత వైఎస్సార్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. తొలుత వైఎస్సార్‌సీపీ కార్యాలయం నుంచి ర్యాలీగా చెన్నూరురోడ్డులోని వైఎస్సార్ విగ్రహం వద్దకు చేరుకుని నివాళులర్పించారు. కేక్ కట్ చేసి పంచిపెట్టారు. సామాజిక ఆరోగ్య కేంద్రంలో రోగులకు పండ్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా నగర పంచాయతీ చైర్‌పర్సన్ మోర్ల సుప్రజ మాట్లాడారు. సంక్షేమం, అభివృద్ధి విషయంలో రాష్ట్రాన్ని వైఎస్సార్ దేశంలో ముందువరుసలో నిలబెట్టారని కొనియాడారు. అదేస్థాయిలో మాజీ సీఎం జగన్‌మోహన్‌రెడ్డి రాష్ట్రంలో సంక్షేమ పథకాలను అమలు చేశారన్నారు. కార్యక్రమంలో పట్టణ, రూరల్ వైఎస్సార్‌సీపీ కన్వీనర్లు మల్లికార్జునరెడ్డి, సీహెచ్ సతీష్‌రెడ్డి, వైఎస్సార్‌సీపీ సీనియర్ నేత కోడూరు మధుసూదన్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

మహోన్నత నేత వైఎస్సార్

కోవూరు : దివంగత వైఎస్సార్ మహోన్నత నేత అని వైఎస్సార్‌సీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి దొడ్డంరెడ్డి నిరంజన్‌బాబురెడ్డి, ఏఎంసీ చైర్మన్ పచ్చిపాల రాధాకృష్ణారెడ్డి కొనియాడారు. మండలంలోని సాయిబాబా ఆలయం వద్ద, మైథిలి సెంటర్‌లో ఉన్న వైఎస్సార్ విగ్రహాలకు వైఎస్సార్‌సీపీ నేతలతో కలిసి సోమవారం వారు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం కోవూరు ప్రభుత్వ వైద్యశాలలో రోగులకు రొట్టెలు, పండ్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ వైఎస్సార్ హయాంలో అన్నిరంగాల్లో విప్లవాత్మక మార్పులు చోటుచేసుకున్నాయని వివరించారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ సభ్యురాలు శ్రీలత, మండల ఉపాధ్యక్షుడు నరసింహులురెడ్డి, పార్టీ మండల కన్వీనర్ నలబోలు సుబ్బారెడ్డి, పడుగుపాడు సొసైటీ చైర్మన్ రామిరెడ్డి మల్లికార్జునరెడ్డి, ఉపసర్పంచ్ మైనుద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా..

ఇందుకూరుపేట : దివంగత వైఎస్సార్ జయంతిని సోమవారం ఘనంగా నిర్వహించారు. ఆరో మైలు వద్ద ఏపీఎల్‌డీఏ చైర్మన్ గొల్లపల్లి విజయ్‌కుమార్, జెడ్పీ వైస్ చైర్మన్ శ్రీహరికోట జయలక్ష్మి ఆధ్వర్యంలో వైఎస్సార్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. మాజీ జెడ్పీటీసీ సభ్యుడు బీవీ రమణయ్య, మాజీ ఎంపీటీసీ శ్రీహరికోట ప్రసాద్, వెంకట రమణయ్య తదితరులు పాల్గొన్నారు. ఇందుకూరుపేట, కుడితిపాళెం, గంగపట్నం, కొరుటూరు, రావూరు, జగదేవిపేట, ముదివర్తిపాళెం, నిడిముసలి, పల్లిపాడు, సోమరాజుపల్లి, కొమరిక తదితర గ్రామాల్లో జయంతి వేడుకలు ఘనంగా జరిపారు. ఈ సందర్భంగా బిస్కెట్లు, స్వీట్లు పంచిపెట్టారు.

పేదల గుండెల్లో వైఎస్సార్

విడవలూరు : రాష్ట్రంలోని ప్రతి పేదవాడి గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోయిన వ్యక్తి దివంగత వైఎస్సార్ అని వైఎస్సార్‌సీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి పూండ్ల అచ్యుత్‌రెడ్డి అన్నారు. మండలంలోని విడవలూరు, పార్లపల్లి, చౌకచర్ల, రామతీర్థం, గౌరీపురం గ్రామాల్లో వైఎస్సార్ జయంతిని సోమవారం నిర్వహించారు. ఆయన విగ్రహాలకు పూలమాల వేసి ఘన నివాళులర్పించి, జోహార్ వైఎస్సార్ అంటూ నినాదాలు చేశారు. అనంతరం స్వీట్లు, పండ్లు పంచిపెట్టారు. రామతీర్థం గ్రామంలో అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఆయా కార్యక్రమాల్లో పార్టీ మండల గౌరవాధ్యక్షుడు కాటంరెడ్డి నవీన్‌రెడ్డి, నాయకులు బుజ్జిరెడ్డి, మల్లికార్జున, ఉదయ్‌భాస్కర్, సర్పంచ్ వినోద్‌కుమార్, మురళీరెడ్డి, శ్రీను, మనోజ్ స్టాలిన్, తిరుపతి, శీనయ్య, బాషా, చంద్రా, రామలింగయ్య, హరి, జనార్ధన్‌రెడ్డి, మాధవ పాల్గొన్నారు.


బుచ్చిరెడ్డిపాళెం పట్టణంలో..


బుచ్చిరెడ్డిపాళెం రూరల్: రోగులకు పండ్ల పంపిణీ


కోవూరు : వైఎస్సార్ విగ్రహానికి నివాళులర్పిస్తున్న పార్టీ నేతలు


ఇందుకూరుపేట : ఆరో మైల్లో..


ఇందుకూరుపేటలో..


విడవలూరు : వైఎస్సార్ విగ్రహానికి నివాళులర్పిస్తున్న నాయకులు


కోవూరు : రోగులకు పండ్ల పంపిణీ

బాలికల హాస్టల్‌ను మారుస్తాం

• వసతిగృహాన్ని పరిశీలించిన ఏఎస్‌డబ్ల్యూఓ



సాక్షి ఎఫెక్ట్..

మనుబోలు : మనుబోలులోని బాలికల వసతిగృహాన్ని మారుస్తామని సాంఘిక సంక్షేమ శాఖ ఏఎస్‌డబ్ల్యూఓ బ్రహ్మానందచారి అన్నారు. శిథిలావస్థకు చేరుకున్న బాలికల వసతిగృహంలో విద్యార్థినులు పడుతున్న అవస్థలపై 'నిర్లక్ష్యం.. నిరుపయోగం' శీర్షికన సోమవారం సాక్షిలో వెలువడిన కథనానికి స్పందించిన ఆయన మనుబోలులోని బాలికల, బాలుర వసతిగృహాలను పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ హాస్టల్‌ను మార్చేందుకు ప్రభుత్వ అనుమతి కోరినట్లు తెలిపారు. అనుమతి రాగానే చర్యలు చేపడుతామన్నారు. ఆయన వెంట బాలికల వసతిగృహం మేట్రిన్ మహేశ్వరి, బాలుర వసతిగృహం వార్డన్ సుధాకర్ ఉన్నారు.

పోతురాజుకు ప్రత్యేక పూజలు

మనుబోలు : మండలంలోని బండేపల్లి గ్రామంలో పోతురాజు తిరునాళ్లను సోమవారం ఘనంగా నిర్వహించారు. గ్రామంలో వర్షాలు కురిసి పంటలు బాగా పండాలని గ్రామస్తులు పోతురాజుకు పొట్టేళ్లను బలిచ్చి మొక్కులు చెల్లించుకున్నారు. సర్వేపల్లి ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి పోతురాజును దర్శించుకుని మొక్కులు చెల్లించారు. ఆయన వెంట టీడీపీ నాయకులు గాలి రామకృష్ణారెడ్డి, వెందోటి భాస్కర్‌రెడ్డి, బొమ్మి సురేంద్ర, పొన్నూరు రామకృష్ణయ్య, లక్ష్మయ్య, మస్తాన్‌నాయుడు పాల్గొన్నారు.

వైఎస్సార్‌సీపీ నేతకు పరామర్శ

కొడవలూరు : మండలంలోని రామన్నపాళేనికి చెందిన వైఎస్సార్‌సీపీ నేత కరేటి ప్రవీణ్‌కుమార్‌రెడ్డి తండ్రి రమణారెడ్డి(75) ఇటీవల అనారోగ్యంతో మృతిచెందారు. ఈ క్రమంలో ప్రవీణ్ కుటుంబ సభ్యులను మాజీ ఎమ్మెల్యే నల్లపరెడ్డి ప్రసన్నకుమార్‌రెడ్డి సోమవారం రామన్నపాళెంలోని వారి ఇంటికెళ్లి పరామర్శించారు. మాజీ డీసీఎమ్మెస్ చైర్మన్ వీరి చలపతిరావు, వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ గంధం వెంకటశేషయ్య, వైఎస్సార్‌సీపీ నాయకులు నీలకంఠం శ్రీధర్‌రెడ్డి, కరేటి శ్యామ్‌సుందర్‌రెడ్డి, పిన్నంరెడ్డి సాయిమోహన్‌రెడ్డి, జి.హరనాథ్‌రెడ్డి ఉన్నారు.

చిరస్మరణీయులు వైఎస్సార్

• వాడవాడల రాజన్న జయంతి వేడుకలు
• విస్తృతంగా సేవా కార్యక్రమాలు


ముత్తుకూరు : బ్రహ్మదేవిలో వైఎస్సార్ విగ్రహానికి పూలమాలలు వేసిన కార్యకర్తలు

ముత్తుకూరు : జనరంజక పాలన అందించిన దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖరరెడ్డి చిరస్మరణీయులని ఎంపీపీ గండవరం సుగుణ అన్నారు. వైఎస్సార్ జయంతి వేడుకలను మండలంలోని పలు గ్రామాల్లో పార్టీ శ్రేణులు సోమవారం ఘనంగా జరుపుకున్నారు. ఇందులో భాగంగా బ్రహ్మదేవిలోని రాజన్న విగ్రహానికి పాలాభిషేకం చేసి, పూలమాలలు వేశారు. ఘనంగా అంజలి ఘటించారు. ఎంపీపీ గండవరం సుగుణ, జెడ్పీటీసీ సభ్యుడు బందెల వెంకటరమణయ్య, సర్పంచ్ వెందోటి సుధాకర్, మాజీ సర్పంచ్ కట్టా సుబ్రహ్మణ్యం, ఎంపీటీసీ సభ్యులు ఉప్పల హైమావతమ్మ, షేక్ బషీర్, షేక్ మస్తాన్ తదితరులు పాల్గొన్నారు.

ముత్తుకూరులో..

ముత్తుకూరులోని వైఎస్సార్ విగ్రహానికి పార్టీ శ్రేణులు పూలమాలలు వేసిన ఘనంగా అంజలి ఘటించారు. అనంతరం పార్టీ కార్యాలయంలో కేక్ కట్ చేసి కార్యకర్తలకు పంచిపెట్టారు. ఎంపీపీ సుగుణమ్మ, ఎంపీటీసీ సభ్యుడు షేక్ నవీద్, గండవరం సూరి, సాయికృష్ణ, రితేష్ తదితరులు పాల్గొన్నారు.

మామిడిపూడిలో..

మామిడిపూడిలో వైఎస్సార్ జయంతి వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా పార్టీ కార్యకర్తలు రాజన్న విగ్రహానికి పూలమాలలు వేసి అంజలి ఘటించారు. స్థానికులకు మిఠాయిలు పంచిపెట్టారు.

మహానేతను ఎన్నటికీ మరువలేం

వెంకటాచలం : దివంగత మహానేత డాక్టర్ వైఎస్ రాజశేఖరరెడ్డిని తెలుగు రాష్ట్రాల ప్రజలు ఎన్నటికీ మరువలేరని వైఎస్సార్‌సీపీ జిల్లా ఉపాధ్యక్షుడు మందల వెంకటశేషయ్య అన్నారు. మండల కేంద్రమైన వెంకటాచలంలోని వైఎస్సార్‌సీపీ కార్యాలయంలో వైఎస్సార్ జయంతిని సోమవారం ఘనంగా నిర్వహించారు. కేక్ కట్ చేసి అందరికీ పంచిపెట్టారు. అనంతరం సెయింట్ జ్యూడ్స్ మానసిక వికలాంగుల కేంద్రంలో చిన్నారులకు పండ్లు, బిస్కెట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వెంకటశేషయ్య మాట్లాడుతూ రాష్ట్రంలో పేద, బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతి కోసం పరితపించిన వ్యక్తిగా వైఎస్ రాజశేఖరరెడ్డి ప్రజల గుండెల్లో చెరగని ముద్ర వేశారని కొనియాడారు. ఆయన అమలు చేసిన సంక్షేమ పథకాలు పేద ప్రజల జీవితాల్లో వెలుగులు నింపాయని కొనియాడారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ కొణిదెన మోహన్ నాయుడు, ఎంపీపీ మందా కవిత, వైఎస్సార్‌సీపీ నాయకులు కొణిదెన విజయభాస్కర్‌నాయుడు, వెలిబోయిన వెంకటేశ్వర్లు, మంచు శ్రీనివాసులు నాయుడు, కిరణ్‌కుమార్, నరసయ్య, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

పూడిపర్తిలో..

మండలంలోని పూడిపర్తి గ్రామంలో దివంగత వైఎస్సార్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో శ్రీధర్‌రెడ్డి, మురళీరెడ్డి, శ్రీనివాసులురెడ్డి, సురేష్, దక్కిలి రమణయ్య తదితరులు పాల్గొన్నారు.

సర్వేపల్లిలో..

మండలంలోని సర్వేపల్లి గ్రామంలో వైఎస్సార్ విగ్రహానికి స్థానిక నాయకులు పూలమాలలు వేసి, జోహార్ వైఎస్సార్ అంటూ నినాదాలు చేశారు.

మరపురాని మహానేత

పొదలకూరు : మరపురాని మహానేత వైఎస్ రాజశేఖరరెడ్డి అని వైఎస్సార్‌సీపీ మండల నాయకులు పేర్కొన్నారు. పొదలకూరు పార్టీ కార్యాలయంలో వైఎస్సార్ జయంతి వేడుకలను సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వైఎస్సార్ ఎన్నో ప్రజాసంక్షేమ పథకాలను అమలు చేసి రాష్ట్ర ప్రజల గుండెల్లో చెరగని ముద్ర వేసినట్లు కొనియాడారు. ముందుగా వైఎస్సార్ చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళులర్పించి, ఆస్పత్రిలో కేక్‌కట్ చేసి సంబరాలు నిర్వహించారు. అనంతరం ప్రభుత్వ, ప్రైవేట్ ఆస్పత్రుల్లోని రోగులకు పండ్లు, రొట్టెలను అందజేశారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ సభ్యురాలు తెనాలి నిర్మలమ్మ, గోగిరెడ్డి గోపాల్‌రెడ్డి, మాజీ ఎంపీపీ కోనం చినబ్రహ్మయ్య, పార్టీ మండలాధ్యక్షుడు పెదమల్లు రమణారెడ్డి, ఉప సర్పంచ్ వాకాటి శ్రీనివాసులురెడ్డి, మద్దిరెడ్డి రమణారెడ్డి, వార్డు సభ్యులు ఎస్‌కే అంజాద్, భాస్కర్, హరి, కో–ఆప్షన్ సభ్యుడు దస్తగిరి, నాయకులు శంకర్, ప్రసాద్, చలపతి, శివారెడ్డి, వెంకటేశ్వర్లుగౌడ్, ఖాదర్, శ్రీనివాసులురెడ్డి తదితరులు పాల్గొన్నారు.

మొగళ్లూరులో..

మండలంలోని మొగళ్లూరులో వైఎస్సార్ జయంతి సందర్భంగా ఆయన విగ్రహానికి పార్టీ నాయకులు, అభిమానులు పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి పంచిపెట్టారు. కార్యక్రమంలో సర్పంచ్ ఆకుల లక్ష్మి, ఎంపీటీసీ విజయలక్ష్మి, పార్టీ నేత అంకిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

పేదల గుండెల్లో చరగని సంతకం

మనుబోలు : దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి పేద ప్రజల గుండెల్లో చరగని ముద్ర వేశారని వైఎస్సార్‌సీపీ నాయకులు కొనియాడారు. మనుబోలు మండల కేంద్రంలో వైఎస్సార్ జయంతిని సోమవారం ఘనంగా నిర్వహించారు. మనుబోలులోని వైఎస్సార్ విగ్రహానికి పార్టీ నాయకులు పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. కేక్ కట్ చేసి సంబరాలు చేసుకున్నారు. కార్యక్రమాల్లో ఎంపీపీ వజ్రమ్మ, పార్టీ నాయకులు చిట్టమూరు అజయ్‌రెడ్డి, మన్నెమాల సాయిమోహన్‌రెడ్డి, కడివేటి చంద్రశేఖర్‌రెడ్డి, ముంగర రవీంధర్‌రెడ్డి, దాసరి భాస్కర్‌గౌడ్, కంచి మణి, ఏలూరు భాస్కర్‌రెడ్డి, దువ్వూరు సుధాకర్‌రెడ్డి, టి.గిరి, చల్లా నవకోటి, చలగల దయాకర్, రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

ఆదర్శప్రాయులు

తోటపల్లిగూడూరు : దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖరరెడ్డి ఆదర్శప్రాయులని వైఎస్సార్‌సీపీ జిల్లా అధికార ప్రతినిధి తలమంచి సురేంద్రబాబు అన్నారు. వైఎస్సార్ జయంతి వేడుకలు సోమవారం వాడవాడలా ఘనంగా జరిగాయి. ఈ క్రమంలో స్థానిక తహసీల్దార్ కార్యాలయం ఎదుట ఉన్న వైఎస్సార్ విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం కేక్ కట్ చేసి అభిమానులకు పంచిపెట్టారు. ఈ సందర్భంగా సురేంద్రబాబు మాట్లాడుతూ 2004–09 మధ్య రాష్ట్రంలో సాగిన దివంగత వైఎస్సార్ పాలన ఓ సువర్ణయుగమన్నారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ ఉప్పల శంకరయ్యగౌడ్, జెడ్పీటీసీ సభ్యురాలు ఎంబేటి శేషమ్మ, నాయకులు ఇసనాక రమేష్‌రెడ్డి, టంగుటూరు పద్మనాభరెడ్డి, గూడూరు విష్ణుమోహన్‌రెడ్డి, మన్నెం సుబ్రహ్మణ్యం గౌడ్, మన్నెం చిరంజీవులగౌడ్, ఈదూరు రామాచార్యులు, చెరుకూరు శ్రీనివాసులునాయుడు, కోసూరు రవీంద్రయ్య, ఎంబేటి సంధ్యారాణి, అన్నం హరిబాబు, ఈదూరు వెంకటరమణయ్య, పాకం ప్రవీణ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

వరిగొండలో..

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విత్తనాభివృద్ధి అథారిటీ సభ్యుడు కోటా శేఖర్‌రెడ్డి ఆధ్వర్యంలో వరిగొండలో దివంగత వైఎస్సార్ జయంతిని నిర్వహించారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు నెల్లిపూడి సునీల్‌కుమార్‌రెడ్డి, చిల్లకూరు ప్రవీణ్‌కుమార్‌రెడ్డి, గండవరపు శ్యామలమ్మ, సుబ్బారెడ్డి, శేఖరయ్య తదితరులు పాల్గొన్నారు.


ముత్తుకూరు పార్టీ కార్యాలయంలో..


ముత్తుకూరు : మామిడిపూడి గ్రామంలో..


వెంకటాచలంలోని మానసిక వికలాంగుల కేంద్రంలో చిన్నారులకు పండ్లు అందిస్తున్న వెంకటశేషయ్య


వెంకటాచలం : పూడిపర్తి గ్రామంలో..


తోటపల్లిగూడూరు : వరిగొండలో..


తోటపల్లిగూడూరు : మండల కార్యాలయం ఎదుట..


వెంకటాచలం : సర్వేపల్లి గ్రామంలో..


పొదలకూరు : పార్టీ కార్యాలయంలో నివాళులర్పిస్తున్న నాయకులు


పొదలకూరు : సీహెచ్‌సీలో రోగులకు పండ్ల పంపిణీ


మనుబోలు: వైఎస్సార్ విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న పార్టీ నాయకులు